జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 24 | జనవరి | 2026 ◆ పేజీలు : 5



# పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలి

- నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటర్ దినోత్సవం
- జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్

మిగతా 2 లో...

- ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- నగరంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా పటిష్ట చర్యలు
- నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు
- త్వరలో మరో 2500 ఇందిరమ్మ ఇండ్లు నగరంలో మంజూరు
- ఖమ్మం 4వ డివిజన్ నందు నిర్మించిన బాలాజీ నగర్ అర్బన్ పి.హెచ్.సి. భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల





## విద్య, వైద్య రంగాల అభివృద్ధికి...

# ప్రభుత్వ ప్రాధాన్యత

**రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి,సహకార,మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.మంత్రివర్యులు,శుక్రవారం ఖమ్మం 4వ డివిజన్ బాలాజీ నగర్ లో 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రోగాలతో అనేక ఇబ్బందులతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలతో సిబ్బంది ప్రేమ ఆప్యాయతలతో ప్రవర్తించాలని, మన ప్రవర్తనతో రోగి సగం బాధ నయం అవుతుందని అన్నారు.ఆసుపత్రి పరిసరాలలో పచ్చని మొక్కలు పెంచాలని, ఆసుపత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వైద్య శాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు అవసరమైన మేర కలెక్టర్, కమీషనర్ నుంచి నిధులు తీసుకొని ఆసుపత్రి చుట్టు పక్కల పరిశుభ్రత, పారిశుధ్యం పాటించాలని అన్నారు. ఆసుపత్రి అవసరాలకు అవసరమైతే ప్రజా ప్రతినిధులు, మంత్రుల నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.జిల్లాలో అందుబాటులో ఉన్న సిబ్బంది ప్రస్తుతం అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలు కోసం కేటాయించాలని, అవసరమైన నూతన పోస్టులు మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపితే సంబంధిత

మిగతా 2 లో...

# సత్తుపల్లి అభివృద్ధిని చరిత్రకు ఎక్కిద్దాం.... ఎమ్మెల్యే రాగమయి

- మున్సిపాలిటీని గెలిపించుకుందాం... 700 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుందాం .. ఎమ్మెల్యే



**సత్తుపల్లి, జనవరి23 (ప్రజాజ్యోతి ):** రానున్న మున్సిపల్ ఎలక్షన్లో సత్తుపల్లిని గెలిపించుకొని మున్సిపాలిటీలో 700 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి చరిత్రను అభివృద్ధిలో తిరగరాద్దామని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం పట్టణ శివారులోని వెంగల రావు నగర్ రోడ్ నెంబర్ 9 లో ఇటీవల

మిగతా 2 లో...

# రేవంత్ రెడ్డి భాష సీఎం స్థాయికి తగింది కాదు -మాజీ మంత్రి పువ్వాడ

- వైరా మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జండా ఎగరాలి..



**ఖమ్మం వైరా: జనవరి 23 ప్రజాజ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ శ్రేణుల ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం ఒక ప్రైవేట్ గార్డెన్లో జరిగింది ఈ సమావేశానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రికి ఉన్న విశిష్టతను మరిచి దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలన 25 నెలలో గడిచినప్పటికీ 6 గ్యారెంటీలను

మిగతా 2 లో...

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి...)

వాటిపై చర్చించి మంజూరు చేయిస్తానని అన్నారు. మంచి విద్య, వైద్య అవకాశాలతో ఖమ్మం ప్రశాంత నగరంగా అభివృద్ధి చెందాలని , విద్య, వైద్య రంగాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని అన్నారు. 2 వేల 200 ఇందిరమ్మ ఇళ్లను ఖమ్మం నగరంలో అర్హులైన పేదలకు ఇచ్చామని త్వరలో మరో 2 వేల 500 ఇండ్లు మంజూరుకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వానికి వీలైనంత వరకు పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తుందని అన్నారు. 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తుందని, పేదలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.గతంలో తాన మంత్రిగా ఉన్నప్పుడు 6000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశానని, వాటిలో పెండింగ్ నిర్మాణాలను కూడా పూర్తి చేసి, రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి



కార్యక్రమాలలో నిర్వాసితుల పేదలకు కేటాయించేలా చర్యలు చేపట్టామని అన్నారు.ఖమ్మంలోనే మార్కెట్ వద్ద రోడ్డుపై నివసిస్తున్న 28 పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి రోడ్డు విస్తరణ చేశామని మంత్రి తెలిపారు. రోడ్డు విస్తరణలో ఎక్కడైనా భవనాలు కోల్పోతే వారికి పది రెట్లు పరిహారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలలో గుడిసెలు వేద్దామని అధికారంలో ఉన్న నాయకులు ప్రయత్నించిన అధికారులు ఒప్పుకోవద్దని మంత్రి స్పష్టం చేసారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2 కోట్ల 43 లక్షలతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. డివిజన్ ప్రజలకే కాకుండా చుట్టు పక్కల ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు ఉచితంగా అందిస్తామని అన్నారు.ప్రజలు ప్రతి చిన్న అవసరానికి ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం లేదని, చిన్న, చిన్న జ్వరం కేసులు, రక్త పరీక్షలు వంటి సేవలు హెల్త్ సెంటర్ వద్ద తీసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. స్థానిక జనాభా పరిధిలో గర్భిణులకు సంబంధించి 100 శాతం ఏ.ఎన్.సి. చెకప్ ఇక్కడి నుంచి జరగాలని కలెక్టర్ ఆశా కార్యకర్తలను ఆదేశించారు.ఏ.ఎన్.సి. చెక్ అప్ లతో పాటు ప్రసవాలు, కొత్తగా పుట్టిన శిశువులకు టీకాలు కూడా 100 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో జరిగేలా కృషి చేయాలని అన్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. మంత్రి సూచనలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.నగరంలో అవసరమైన మేర నూతన అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రామారావు, స్థానిక కార్పొరేటర్ డి. జ్యోతి రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలి



(మొదటి పేజీ తరువాయి...)

సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని, ప్రస్తుత సంవత్సర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జనవరి 23న అధికారులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు.మన దేశంలో కులం,మతం, ప్రాంతం,వర్గం,భాష,పేదరికం,ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరిని ముఖ్యంగా యువతను భాగస్వామ్యం చేసే దిశగా ప్రతి ఒక్కరు నిస్వార్ధంగా స్వేచ్చతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు ఈ జాతీయ ఓటరు దినోత్సవాన్ని వినియోగిస్తామని అన్నారు.ప్రస్తుత సంవత్సరం నా భారతదేశం నా ఓటు అనే థీమ్ తో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజాస్వామ్యంలో బాధ్యత గల పౌరులుగా దేశ అభ్యున్నతిలో మన భాగస్వామ్యం ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో మన ఓటు వేయడంతో పాటు మనకు తెలిసిన అందరిని ఓటు వేసేందుకు ప్రోత్సహించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని అన్నారు.ఓటర్ జాబితాలో మన కుటుంబ సభ్యుల పేర్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. గతంలో జనవరి 1 కట్ ఆఫ్ తేదీ క్రింద ఓటరు జాబితా సవరణ జరిగేదని,నేడు ఎన్నికల కమీషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటరు జాబితా సవరణ అయ్యే విధంగా మార్పు తీసుకుని వచ్చిందని చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యోగులతో కలిసి ఓటర్ ల ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి అభివృద్ధిని చరిత్రకు ఎక్కిద్దాం....



(మొదటి పేజీ తరువాయి...)

మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు వర్గూట్టి సుధాకర్,భాగ్యలక్ష్మి వారి ఇల్లు మంజూరు చేయగా నిర్మాణాన్ని పూర్తి చేసుకొని స్థానిక శాసన సభ్యురాలు గృహప్రవేశానికి అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె గృహ గృహ ప్రవేశం చేసి,ఆ దంపతులకు నూతన వస్త్రాలను అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతున్నారని, అదేవిధంగా మున్సిపాలిటీ ఎలక్షన్లో కాంగ్రెస్ ని గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేసి అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని అన్నారు. నిరుపేదల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, మున్సిపాలిటీ ఓటర్ మహాశయులందరూ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా అందజేయాలని అందరికీ విన్నవించారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు,తోట సుజలా రాణి,కంటే అప్పారావు, భాస్కర్, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు,మహిళలు ఉన్నారు.

## రేవంత్ రెడ్డి భాష ముఖ్యమంత్రి స్థాయికి తగింది కాదు - మాజీ మంత్రి పువ్వాడ

(మొదటి పేజీ తరువాయి...)

అమలుపరచలేదని అన్నారు గడిచిన ఏడాది నుండి నుండి బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలను చేస్తుందని విమర్శించారు. సిట్ పేరుతో హరీష్ రావుని, కేటీఆర్ లను కక్ష సాధింపుతో వేధిస్తున్నారని అన్నారు. 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అవలు చేయకుండా, గారడి చేస్తుందన్నారు. కక్ష సాధింపు చర్యలు తప్ప అభివృద్ధి పదం మాటే లేదని అన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం 2500 ఇస్తామని చెప్పి నేటి వరకు ఇవ్వని దద్దమ్మ ప్రభుత్వమని, ఈ 25 నెల కాలంలో ఒక్కో ఆడపడుచుకి 62,500 బాకీ పడ్డారని ఎద్దేవ చేశారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా బంగారం ఎంత మందికి పంచారని ప్రశ్నించారు. ప్రజా పాలన పేరుతో రైతు భరోసా రైతు బీమా వంటి పథకాలు నిర్వీర్యం చేశారని అన్నారు. జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రి శటిలైట్ ద్వారా సర్వే చేసి రైతు భరోసా వేస్తామనటం దౌర్భాగ్య పరిస్థితి అన్నారు. వైరా మున్సిపాలిటీపై బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరాలని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేయాలని గెలుపు గుర్రాలకు అవకాశాలు ఇస్తామన్నారు. వైరా నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే సెంటర్ లైటింగ్ ట్యాంక్ బండ్ ఇండోర్ స్టేడియం 20 కోట్ల మున్సిపాలిటీ నిధులతో మున్సిపాలిటీ పరిధిలో అన్ని రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసనసభ్యులు డాక్టర్ బానోత్ చంద్రావతి ఆర్ జె సి కృష్ణ పగడాల నాగరాజు బచ్చు విజయకుమార్ లకావత్ గిరిబాబు బానోత్ మంజుల మదన్లాల్ ఎల్లంకి సత్యనారాయణ కట్ట కృష్ణ అర్జున్ బాణాల వెంకటేశ్వర్లు వనమా విశ్వేశ్వరరావు లాల్ అహ్మద్ మద్దెల రవి పోట్ల శ్రీను దొంతబోయిన వెంకటేశ్వరరావు మాదిరేని సునీత దారెల్లి పవిత్ర కుమారి మానవ సక్కుబాయి మిట్టపల్లి కిరణ్ బట్ట భద్రయ్య కొత్త వెంకటేశ్వరరావు దామా వీరయ్య దనేకుల వేణు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి మండల కేంద్రంలో ముమ్మరంగా పారిశుద్ధ పనులు





**పాలేరు ఆర్.సి.జనవరి23 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల కేంద్రంలో గత 2 సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడంతో గ్రామంలో ఉన్న ప్రధాన రహదారులకు మరియు అంతర్గత రహదారుల వెంబడి ఉన్న సైడ్ కాలువలు మట్టితో మురుగుతో నిండి ఉండటం వలన గత పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ప్రధాన సమస్యగా చూయించడం జరిగింది. ఆ సమస్యను దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎన్నికైన సర్పంచ్ కొండ కృష్ణవేణి మహిపాల్ పాలకవర్గ సభ్యులు ఈరోజు సైడ్ కాలవలల్లో మట్టి మురుగు చెత్తను తొలగించే పనులు ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి సర్పంచ్ కొండ కృష్ణవేణి మహిపాల్ ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ పంచాయతీ కార్యదర్శి రాళ్లబండి నీరజ వార్డు సభ్యులు కొక్కిరేణి రామనాథం, మంద నవ్య శేఖర్, చెరుకుపల్లి వీరయ్య, అంతోటి వెంకన్న గ్రామపంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలి

♦ మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



**పాలేరు ఆర్.సి జనవరి 23 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం లోని కూసుమంచి రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ విధంగా నమోదు చేసుకున్న రైతులకు 11 అంకెల ఫార్మర్ ఐడి జనరేట్ అవుతుందని, భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఈ ఫార్మర్ ఐడిని ప్రామాణికంగా తీసుకుంటారని తెలియజేశారు. ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తికాని రైతులకు వచ్చే విడత పిఎం కిసాన్ నిధులు నిలిపివేయబడతాయని, కావున ఇంకా నమోదు చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే నమోదు చేయించుకోవాలని తెలిపారు. గ్రామాలలో అందుబాటులో ఉండే రైతులు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా, మండలంలో వ్యవసాయ భూమి ఉండి ఇతర ప్రాంతాలలో నివాసం ఉంటున్న రైతులు వారికి దగ్గరలో గల మీసేవ ద్వారా కూడా నమోదు చేయించుకోవచ్చని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కొరకు భూమి పాస్బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ఆధార్ లింక్ అయిన మొబైల్ ను తీసుకొని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జానీ బాబా రైతులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా ప్రారంభమైన రామదాసు జయంతి ఉత్సవాలు

- కళాకారుల కార్యక్రమాలతో మమ అనిపించిన ఉత్సవాలు





**నేలకొండపల్లి, జనవరి 23 ప్రజా జ్యోతి:**పరమ భక్త గ్రేసరుడు కంచర్ల గోపన్న (భక్తరామదాసు) జయంతి ఉత్సవాలు ప్రారంభం మొక్కుబడిగా ప్రారంభమయ్యాయి. భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా యంత్రాంగం, భద్రాచలం దేవస్థానం, విద్వత్ కళాపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు భక్తులు రాక వెలవెలబోయింది. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను నిర్వహించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం సృష్టంగా కనిపిస్తుంది. నిర్వహాకుల తీరు పై విమర్శలు... ఏక పక్షం నిర్ణయాల వలన భక్తులు రామదాసు ధ్యాన మందిరం వైపు తొంగి చూడటం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. తొలి రోజు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. -పట్టణంలో నగర సంకీర్తన చేశారు. చిన్నారులు వేషదారణ ప్రదర్శనంలో ఆకర్షణ గా నిలిచారు. వివిధ సంఘాల వారు భక్తరామదాసు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మందిరంలో గోమాత పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా కళాకారులు తప్ప ఆశించిన స్థాయి లో భక్తులు రాకపోవటంతో నిర్వహాకులు నిరాశ చెందారు. చివరకు మండల స్థాయి అధికారులు కూడ ఉత్సవాల వైపు తొంగి చూడకపోవటం విశేషం. తొలి రోజు వివిధ ప్రాంతాల కు చెందిన కళాకారులు సాంస్కృతిక ప్రదర్శన లు నిర్వహించారు. మొత్తం మీద కళాప్రదర్శనలతో మమ అనిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాద్, పాలడుగు పూర్ణచందర్ ప్రసాద్, జెర్రిపోతుల అంజిని, నాగుబండి శ్రీనివాసరావు, దోసపాటి కల్పన, కొడిరెక్కల వినోద్, రేగూరి హనుమంతరావు, పసుపులేటి శ్రీలత, రాయపూడి రోహిత్, బచ్చలకూరి నాగరాజు, సామాల కోటేశ్వరరావు, కురాకుల ప్రమీలా, ఓరుగంటి నారాయణరావు, యలమద్ది లెనిన్, కడియాల నరేష్, చిలకబత్తిని వీరబాబు, నల్లాని మల్లిఖార్జునావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చిరునామా... మధుబాబు

- 11 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మధుబాబు



**సత్తుపల్లి జనవరి23(ప్రజా జ్యోతి):**కుల,మత తారతమ్యాలతో సంబంధం లేకుండా నిరుపేద అభివృద్ధి ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ పరిపాలన అందిస్తుందని,గంగారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ వైస్ ఎంపీపీ,గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గంగారం గ్రామంలో శుక్రవారం 11 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన అతి తక్కువ కాలంలో ఎంతో అభివృద్ధి చేశారని,నిరుపేదలకు చాలా ఉపయోగపడిందని, ప్రతి నిరుపేద కుటుంబానికి ఒక సంక్షేమ పథకం అందించడంలో మంత్రులు, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాత్ర ఎంతో ఉన్నదని, భవిష్యత్తులో ఇంకా అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి నిరుపేదల అభివృద్ధి చేసే దిశగా ఉండాలని కోరారు. ఒక నిరుపేద పెళ్లి చేస్తే కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు మంజూరు అవటంతో ఆ కుటుంబాలు ఎక్కడా లేని ఆనందం ఉన్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏర్పడిన తర్వాత మహిళలు ఎంతో లబ్ధి పొందుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు యూత్ సభ్యులు ఉన్నారు.

# సరస్వతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు

- చిన్నారులకు అక్షరాభ్యాసం... గురువులకు సన్మానం





**నేలకొండపల్లి, జనవరి 23 ప్రజాజ్యోతి:**వసంత పంచమి సందర్భంగా మం డలం లోని వివిధ గ్రామాలలో సరస్వతి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు అక్షర్యాభ్యాసం చేశారు. గురువులకు సన్మానం చేశారు. మంగాపురతండా పాఠశాలలో ఉన్న సరస్వతి విగ్రహం కు పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధీరావత్ అశోక రాణి తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయంలో గత 40 ఏళ్ల గా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన గురువు మాధవరావు ను వాసవి భక్త రామదాసు క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేగూరి హనుమంతరావు, దోసపాటి కల్పన, నాగుబండి శ్రీనివాసరావు, కొత్తా కరుణ, స్రవంతి, కళ్యాణి, శ్రీదేవి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ త్యాగం మరవలేనిది



**నేలకొండపల్లి, జనవరి 23 ప్రజా జ్యోతి:**సుభాష్ చంద్రబోస్ త్యాగం మరవలేనిదని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బోస్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు...ఆయన చేసిన పోరాటాలను వివరించారు. గొప్ప దేశ భక్తుడన్నారు. స్వాతంత్ర పోరాటాలు ఆయన జీవితం త్యాగం ఎప్పటికీ నిలిచి పోతుందని అన్నారు. ఆయన సేవలు దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, కల్యాణల నాగేశ్వరరావు. సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, తొ.గాటి నాగాచారీ, పిట్టల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండగగా కోయగింపు సమ్మక్క సారక్కల జాతర

- తల్లులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.
- నేడు వనదేవతల నిష్క్రమణతో ముగియనున్న జాతర





**కారేపల్లి, జనవరి 23, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం మాణిక్యారం ఎర్రబోడు కోయగుంపు గ్రామం నందు బుధవారం ఘనంగా ప్రారంభమైన సమ్మక్క సారక్క జాతర గురువారం, శుక్రవారం మూడు రోజులపాటు ఘనంగా జరిగింది. వనదేవతల నిష్క్రమణతో శనివారం జాతర ముగుస్తుందని నిర్వహణ కమిటీ తెలిపారు. బుధవారం రాత్రి సారలమ్మను, గురువారం రాత్రి సమ్మక్క తల్లిని పూజారులు, గ్రామస్తులు కలిసి అడవి నుండి మేళ తాళాలతో, డప్పు చప్పుల ళ్ళ తో, ఆదివాసి సాంప్రదాయం నృత్యాలతో గద్దెల మీదకు రావడంతో జాతర మొదలైంది. కోయగుంపుకు చెందిన తొలి విద్యార్థి, తొలి ఉద్యోగి, రిటైర్డ్ డి. ఎస్. పి కురసం పొట్టెయ్య వనదేవతలకు ప్రత్యేక పూజలు చేసి, జాతరను ప్రారంభించారు. ఈ మూడు రోజులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాక , బంధువులు, మిత్రులు, ఎందరో ప్రముఖులు సైతం సమ్మక్క, సారక్క తల్లులను, దర్శించుకుని, ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియారాములు నాయక్ శుక్రవారం సమ్మక్క సారక్క తల్లులను దర్శించుకుని ,ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు మేళ తాళాలతో ఆయనకు స్వాగతం పలికారు. పూజానంతరం భక్తులు, పూజారులతో కలసి రాములు నాయక్ కోయ నృత్యం చేశారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆ వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశానన్నారు. సీనియర్ నాయకులు అడప పుల్లారావు నివాసంలో తేనీటి ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు భూక్యా పద్మా ,ఈసాల అలివేలు మంగ,మాజీ సొసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరావు, భూక్యా వాచ్యా ,మాజీ సర్పంచులు కురసం సత్యనారాయణ, భూక్యా సైదా, నాయకులు అజ్మీర వీరన్న, భూక్యా రామ్ కిషోర్, వాంకుడోత్ విజయ్, ఈదర కోటేశ్వరరావు, కాటేపల్లి నవీన్ ,ఈదర చలపతి, భూక్యా చాందిని, భూక్యా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే నాలక్ష్యం

- సర్పంచ్ రాఘువులు.



**కారేపల్లి, జనవరి 23, ప్రజాజ్యోతి:**సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీనీ అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని సర్పంచ్ ఉండం రాఘువులు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో గ్రామ సమీపంలో ఉన్న సమ్మక్క సారలమ్మ దిమ్మెల వద్ద మట్టి తోలించి జాతరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసాము. అలాగే బురదమయంగా ఉన్న రోడ్లను సిసి రోడ్లుగా త్వరలో ఇప్పిస్తానని గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకమును నెరవేరుస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని మంచి పాలన అందించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు.

# ఐద్వా మహాసభలను జయప్రదం చేయండి



**కారేపల్లి, జనవరి 23, ప్రజా జ్యోతి :** ఐద్వా జాతీయ మహాసభలు దేశంలో మ హిళ ఉద్యమాలకు దిశానిర్దేశం చేయనున్నాయని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. ఈ నెల25 నుండి 28 తేదివరకు హైదారాబాద్‌లో జరుగు ఐద్వా జాతీయ మహాసభలు పురస్కరించుకోని సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో శుక్రవారం ఐద్వా జాతీయ మహాసభల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ మహిళలకు స్వేఛ్చా సమానత్వం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందన్నారు. మహిళలు అన్నింటిలో ముందున్నా ఇంకా ఆర్థిక, రాజకీయ సాంఘీక సమానత్వంలో రాలేదన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలపై సంఘటీతంగా పోరాడుదామన్నారు. ఈనె 25న హైదరాబాద్‌లో జరుగు ఐద్వా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు.

## పాడి రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలి

- మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు



**నేలకొండపల్లి ,జనవరి 23 ప్రజా జ్యోతి:**పాడి రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో శుక్రవారం గోపామిత్ర ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిభిరం ను నిర్వహించారు. 34 పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. 52 లేగ దూడలకు నట్టల నివారణ మందును త్రాగించారు. 15 పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు...పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో గోపాలమిత్ర ద్వారా రైతుల ఇంటి వద్ద కు పశు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి ద్వారా పాల దిగుబడితో రైతులు ఆర్థికంగా నిలబడాలని సూచించారు. గోపాలమిత్ర వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్.సాహిత్య, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డు సభ్యులు బొల్లగాని వెంకటరామారావు, రావెళ్ల జ్యోతిబస్సు, కోటేశ్వరరావు, అయోధ్య, రామయ్య, వల్లాల కృష్ణ, చంద్రం, ప్రణీత్, నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సేవలు బేష్

- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి.



**కల్లూరు. జనవరి. 23. ప్రజా జ్యోతి** స్త్రీ శిశు, సంక్షేమ శాఖ ద్వారా గర్భిణీలు , బాలింతలకు అందించే సేవలు బేష్ అని కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర చౌదరి అన్నారు. ఏ సి డి పి ఓ నవ్య అధ్యక్షతన అంగన్వాడి టీచర్లకు నిర్వహించిన కల్లూరు ప్రాజెక్ట్ సమావేశంలో నీరజ చౌదరి మాట్లాడుతూ గర్భిణీగా గుర్తించిన వెంటనే అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకుని, అంగన్వాడి టీచర్లు అందించే పోషకాహారం, సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ సహకారముతో అందించే వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఏ సి డి పి ఓ నవ్య మాట్లాడుతూ టీచర్లకు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించవలసిన కార్యక్రమాలను వివరించారు. గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకొని రక్తహీనత సమస్యలు లేకుండా పండంటి బిడ్డకు జన్మనివ్వలన్నారు. రెండు సంవత్సరములు పూర్తయిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు దరి చేరమన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సంధ్యారాణి , సుజాత ,భవాని, సత్యవతి, వెంకటమ్మ, రత్నకుమారి, రోజా, అనురాధ, మల్లీశ్వరి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో లోకేష్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం వైరాజనవరి 23 ప్రజా జ్యోతి:** వైరాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన కేక్ కట్ చేసి, సీట్లు పంపిణీ వేయించడం జరిగింది సందర్బంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రెండు తెలుగు రాష్ట్రాలకు అభిమానమైన పార్టీ అని రాబోవుకాలంలో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం పొందుకుంటుందని వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలోని మండల పార్టీ అధ్యక్షులు కిలారి సురేందర్, పట్టణ కార్యదర్శి గుండ్ల నాగేశ్వరావు ఏఎంసి డైరెక్టర్ మోతుకూరి వెంకటేశ్వరావు మాజీ సోసైటీ అధ్యక్షులు మందడపు మధుసూదన్ రావు చావా రవి మాజీ పట్టణ అధ్యక్షులు మన్నంపల్లి ప్రదీప్ కాకర్ల కొండయ్య సత్యనారాయణ గడ్డం ధర్మారావు శ్రీనివాస్ రెడ్డి చెన్నయ్య, కృష్ణయ్య అంజి రావు నాంపల్లి నారాయణ మాదినేని రామారావు చింతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఇందిరాగాంధీ పేరిట మహిళ టికెట్ టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం

- నిర్వాహకులకు శుభాకాంక్షలు
- కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఇందిరాగాంధీ పేరిట అయిదవ జాతీయ సీనియర్ మహిళా క్రికెట్ టోర్నమెంట్ టి20 మహిళా క్రికెట్ టోర్నమెంట్ ఖమ్మం గడ్డపై నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు. మహిళా సాధికారిక కోసం ఆనాడు దివంగత ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన పథకాలు మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిన ఆదర్శమూర్తి దివంగత ఇందిరా గాంధీ అని ఆమె పేరిట మహిళ క్రికెట్ టోర్నమెంట్ను ఆల్ ఇండియా స్థాయిలో పెట్టడం ఖమ్మం జిల్లాకే గర్వ కారణమని ఆమె అన్నారు.తాను మంత్రి తుమ్మల పడడంలో ఉన్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన విలేకరుల సమావేశంలో హాజరు కాలేకపోయానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు తెలంగాణ ఉమెన్ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ మహమ్మద్ మతీన్, ఆల్ ఇండియా ఉమెన్ టి 20 క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ సందీప్ ఆర్య, వివిధ రాష్ట్రాల నుంచి క్రికెట్ క్రీడా పోటీల్లో పాల్గొనడానికి విచ్చేస్తున్న క్రీడామణులకు తన శుభాకాంక్షలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

## ప్రతి విద్యార్థి భవిష్యత్తులో రాజులా బ్రతకాలి





**కారేపల్లి,జనవరి 23,ప్రజా జ్యోతి:** ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తులో ప్రతి ఒక్కరు రాజుల బతకాలని . తల్లిదండ్రుల ఆకాంక్ష అనుగుణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి, కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరం శ్రీనివాసరావు లు అన్నారు.శుక్రవారం కళాశాలలో వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల స్థలదాత నేదునూరి నరేష్,కుమ్మరి కుంట్ల నాగేశ్వరరావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరం శ్రీనివాసరావులు హాజరైనారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవాలంటే లెక్చరర్లు చెప్పిన విధంగా నడుచుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన ద్వారా మంచి విద్యతో మీ జీవితంలో రాజులా స్తిరపడాలనే లక్ష్యంతో మీరు ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కళాశాలలో చదువుకున్న వారు ఎంతో మంది ప్రయోజకులు అయ్యారని వారి మాదిరిగానే మీరు కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండే విధంగా మీ భవిష్యత్తును ఎంచుకోవాలని అన్నారు.విద్యార్థుల క్రమశిక్షణ, ఉత్తమ ఫలితాల సాధనకై ప్రభుత్వ కళాశాల బృందం విశేష కృషిని కరమరుస్తున్నారని అన్నారు.ప్రిన్సిపల్ ఎన్.విజయకుమారి మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలకు ప్రణాళికయుతంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు,అధ్యాపకులకు,కన్న తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అదేవిధంగా కళాశాలలో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.అనంతరం అతిథులందరికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్యామ్,ప్రభుత్వ ఉపాధ్యాయురాలు లలిత,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయ,బోధన సిబ్బంది సుధారాణి, కవిత,మదన్,బోధ నేతర సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జాతర వద్ద మహా అన్నదానం



**కారేపల్లి, జనవరి 23, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం మాణిక్యారం ఎర్రబోడు కోయ గుంపు సమ్మక్క సారక్క తల్లుల వద్ద జరుగుతున్న జాతర సందర్భంగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎర్రబోడు, మాణిక్యారం సర్పంచులు ఈసాల అలివేలు మంగ నాగేశ్వరరావు ,భూక్యా పద్మా వాచ్యా లు, కాంగ్రెస్ నాయకులతో కలసి అన్నదానాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ భక్తుల పాలిటి కొంగు బంగారమైన సమ్మక్క సారలమ్మ దేవతల జాతర సందర్భంగా భక్తులకు తమ చేతుల మీదుగా అన్నప్రసాదాన్ని ప్రారంభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భక్తులందరినీ ఆ తల్లులు ఎల్లవేళలా కాపాడాలని, సుఖశాంతులతో ఉంచాలని ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఈసాల నాగేశ్వరరావు, కిసాన్ కేత్ మండలాధ్యక్షుడు కడియాల సుధాకర్, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, బానోత్ రామ్మూర్తి నాయక్, ధారావత్ బద్దూలాల్ ,మాణిక్యారం, ఎర్రబోడు గ్రామ శాఖ అధ్యక్షులు చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న), చల్ల నాగేష్ ,మాజీ సర్పంచ్ భూక్య సైదా, మాణిక్యారం మాజీ ఉపసర్పంచ్ భూక్య చాందిని ,అడప పుల్లారావు, ధారావత్ వీరన్న, జేత్రా నాయక్, యాలాద్రి, ప్రముఖ వ్యాపారవేత్త కాటేపల్లి నవీన్, బిఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించిన ఖమ్మం జిల్లా సీపీ.



**కల్లూరు జనవరి 23 ప్రజా జ్యోతి:**ఖమ్మం జిల్లా పోలీస్ శాఖ అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదాన్ని బిగించి ప్రజలకు ఆటంకాలు కలిగించే వారిని ఆటలు కట్టిస్తూ శాంతి భద్రత నిలయంగా నిత్యం ప్రజలతో మమేకమౌతూ ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాలలోనూ అన్ని మారుమూల గ్రామాల పోలీస్ స్టేషన్లో సైతం పర్యటిస్తూ ప్రజలు ప్రశాంతంగా శాంతియుతంగా ఉండే విధంగా ఎన్నో రకాలుగా ఖమ్మం జిల్లా సిపి సునీల్ దత్ కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. మండలంలోని శాంతి భద్రత వివరాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కల్లూరు రూరల్ సీఐ ముత్తు లింగయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం విస్మరిస్తే ప్రభుత్వాలకు పతనం తప్పదు

- టిడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా నాలుగవ మహాసభలో మామిడి సోమయ్య హెచ్చరిక





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జర్నలిస్టులను గుర్తించకుండా వారి సమస్యలను విస్మరిస్తే ఏ ప్రభుత్వం అయినా పతన దశకు చేరుకోవడం ఖాయమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య హెచ్చరించారు. సూర్యాపేట పట్టణంలోని భాస్కర్ ఇన్ ప్యాలెస్‌లో నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా నాలుగవ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాల్వాయి జానయ్య అధ్యక్షతన సాగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టుల జీవితం ఆగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేస్తూ, జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవం కోసం టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం ఖమ్మం లో జర్నలిస్టులకు క్యాబినెట్ ఆమోదంతో 23.03 ఎకరాల స్థలాన్ని జారీ చేశారు కానీ తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ స్థలాన్ని జర్నలిస్టులకు కేటాయించకుండా కోర్టు తీర్పులు కారణం చూపెడుతూ కాలయాపన చేస్తుంది. వెంటనే ప్రభుత్వం ఆ భూమిని జర్నలిస్టులకు అప్పగించాలని మామిడి సోమయ్య కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో–కన్వీనర్లు బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడి బాపురావు, జి. వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి పాల్గొన్నారు. బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిజం భారత రాజ్యాంగానికి నాలుగో స్తంభమని పేర్కొనగా,పులిపలుపుల ఆనందం జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సదుపాయం తప్పనిసరి కావాలని,60 ఏళ్లు దాటిన జర్నలిస్టుల సంక్షేమానికి దేశవ్యాప్తంగా కొత్త సంఘం ఏర్పడిన విషయాన్ని వెల్లడించారు. నూతనంగా సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పాల్వాయి జానయ్య మాట్లాడుతూ, గత 16 ఏళ్లుగా జర్నలిజంలో కొనసాగుతున్న తాను జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘంగా టిడబ్ల్యూజేఎఫ్‌ను చూస్తున్నానని తెలిపారు. ప్రతి జర్నలిస్టు సభ్యత్వం తీసుకొని సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీకి ఎన్నికైన నాయకులకు ఇన్సూరెన్స్ పత్రాలను మామిడి సోమయ్య చేతుల మీదుగా అందజేశారు.టిడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా నూతన జిల్లా అధ్యక్షుడిగా పాల్వాయి జానయ్య, జిల్లా కార్యదర్శిగా ముశం హరిప్రసాద్,కోశాధికారిగా తాందారపల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడిగా లింగాల సాయి గౌడ్,కార్యదర్శిగా నందిపాటి సైదులు ఎన్నికకాగా, ఉపాధ్యక్షులుగా వంగాల వెంకన్న, ఒగ్గు సోమన్న, గుడపూరి ప్రభాకర్ ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా నజీర్ ఖాన్,కొంగల సతీష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా శ్రీరాములు కృష్ణ,ఓరుగంటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా బొల్లి కొండ సతీష్, మీసాల నాగయ్య,పెంటగాని సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హాజరైన జర్నలిస్టులందరూ నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మట్టా

- కల్లూరు మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయలు నిధులు మంజూరు





**కల్లూరు జనవరి 23 ప్రజా జ్యోతి:** అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కల్లూరు మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని దానిలో భాగంగా మూడు కోట్ల రూపాయలతో సీసీ రోడ్లకు శ్రీకారం చుట్టిన సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్. శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీ లోని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మరియు సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ మున్సిపాలిటీలో మూడు కోట్ల రూపాయలతో సిసి రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్లూరు మున్సిపాలిటీలో ప్రతి ఒక్క వార్డులో మహిళలు అధిక సంఖ్యలో భారీ స్వాగతం పలికారు ఎక్కడ చూసినా మంచి మాటలతోనే పిలుపులతోనే అభివృద్ధికి చిహ్నంగా మన ఎమ్మెల్యే అని జై మట్ట అనే నినాదాలతో భారీ జన సందోహన నడుమ 3 కోట్ల రూపాయలు నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు మున్సిపాలిటీకి ఎంతో ప్రాధాన్యత ఉన్నదని చరిత్ర కలిగిన కల్లూరు మేజర్ పంచాయతీని నేడు మున్సిపాలిటీగా ప్రజల యొక్క ఆకాంక్ష మేరకు ఎమ్మెల్యే చేసిన కృషి మరువలేనని కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నెరజాదేవి అన్నారు. అభివృద్ధి కీ సహకరిస్తున్న మన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి విక్రమార్కకి, మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, శ్రీ తుమ్మల నాగేశ్వరావుకి ప్రజలు అందరు తరుపున ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్ కల్లూరు మున్సిపాలిటీలో 5,6,11,16,17,19,20 వార్డుల్లో ప్రజల ఆదరణతో పర్యటన నిర్వహించి భారీ నిధులతో సిసి రోడ్లకు స్థాపన చేశారు. కల్లూరు మున్సిపాలిటీ ప్రజలను నేరుగా కలుసుకుంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్ 3 కోట్ల రూపాయలు నిధులతో గోపాలకుంట, శాంతి నగర్, అంబేద్కర్ నగర్, పుల్లయ్య బంజార్, వచ్య నాయక్ తండా, ఏకలవ్య నగర్, బోడెమల్లె లో నూతన సీసీ రోడ్లు కు మరియు డ్రైనిజీ పనులకు శంకుస్థాపన లు చేసి ప్రజల మమేకమై ఇంకా అభివృద్ధి భారీ నిధులతో కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ముందడుగు వేస్తుందని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జై కేతనం ఎగరవేసి ముఖ్యమంత్రి కి కానుకగా అందించాలని ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు, గృహజ్యోతి, 200 యూనిట్లుకు ఉచిత విద్యుత్తు, నిరుపేదలకు సన్న బియ్యం, సన్నాలకు 500 రూపాయలు బోనస్, వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలబడిన ఏకైక ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి అన్న అని కల్లూరు లోని మున్సిపాలిటీ 20 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ప్రజలు అండదండలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నాయని అభివృద్ధిని చూసి ఆదరణ ప్రజల హృదయాలలో పోయిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్, పోట్రు అర్జున్ రావు దామాల రాజు, ఉబ్బన దేవదాసు, బైర్ల కాంతారావు, ఉబ్బన రాంబాబు, జంగం నరసింహారావు, పేరువంచ, పెద్ద కోరుకొండి, సర్పంచులు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ జయంతి వేడుక



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ జయంతి వేడుక ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో నిర్వహించారు. ఈ వేడుకలో నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ నివాళులర్పించారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ తన జీవితాన్ని దేశ స్వాతంత్రం కోసం తృణప్రాయంగా అర్పించాలని స్వతంత్ర భారత సైన్యాన్ని నిర్మించి తద్వారా దేశ స్వాతంత్రాన్ని పొందడం కోసం ప్రయత్నం చేశారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్రివేణిలో వసంత పంచమి వేడుక





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం పట్టణంలోని త్రివేణి విద్యాసంస్థలో చదువుల తల్లి సరస్వతి దేవి యొక్క జయంతి శ్రీ పంచమిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎటువంటి కార్యక్రమాలు తలపెట్టిన అవి నిర్విఘ్నంగా పూర్తవుతాయని అలాగే శుక్రవారం పిల్లలకి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ సరస్వతి అమ్మవారికి పూలమాల అలంకరించి అమ్మవారి యొక్క ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.అలాగే పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మా పిల్లలందరూ కూడా చక్కని వికాసం తోటి, నైపుణ్యం తోటి, వృద్ధిలోకి రావాలని, వారి భవిష్యత్తు అందంగా తీర్చిదిద్దాలని ఆ చదువుల తల్లి సరస్వతి దేవిని ప్రార్థించారు అమ్మవారి యొక్క ఆశీస్సులు అందరు పిల్లల పైన ఉండాలని అభిలషించారు ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్క జొన్న పంటను పరిశీలించిన మండల వ్యవసాయ శాఖ అధికారి. రామడుగు వాణి



**పాలేరు ఆర్.సి.జనవరి23 ప్రజా జ్యోతి:** కూసుమంచి గ్రామంలోని మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్నలో కత్తెర పురుగు కాండం తొలిచేపురుగు ఆశించినట్లు గమనించడం జరిగిందని తెలిపారు.మొక్కజొన్న పంటలో కాండం తొలిచే పురుగు ఆశించినట్లయితే ఆకులను తొలుస్తూ లోపలికి ప్రవేశించి, కాండం లోపల గుజ్జును తిని 'చావు మొవ్వ'ను ఏర్పరుస్తాయి. మొదటి దశలో ఆకులపై చిన్న చిన్న రంధ్రాలు లేదా తెల్లటి చారలు కనిపిస్తాయి.రెండవ దశలో లార్వాలు కాండం లోపలికి ప్రవేశించి, కాండం లోపల గుజ్జును తింటాయి, దీని వల్ల మొక్క పైభాగం చనిపోతుంది దీనివల్ల మొక్కలు గిడసబారి, చనిపోతాయి లేదా పొత్తుల సైజు తగ్గి దిగుబడి తగ్గుతుంది.పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే, కాండం చివరలో కార్బోఫ్యూరాన్ 3% ఎకరాకు 3 కేజీలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4% GR ఎకరాకు 7.5 కేజీలు వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయవచ్చు.అదే విధంగా మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లయితే కత్తెర పురుగు యొక్క మొదటి దశ లార్వాలు ఆకులోని పత్ర హరితాన్ని తినడం వల్ల ఆకులపై తెల్లటి పొర ఏర్పడుతుంది. రెండు మరియు మూడో దశ లార్వాలు ఆకుసుడులలో ఉండి రంధ్రాలు చేసుకుంటూ తినడం వల్ల విచ్చుకున్న ఆకుల్లో వరుసగా రంధ్రాలు ఏర్పడతాయి. ఎదిగిన లార్వాదశలో ఆకులను బయట నుండి లోపలి వైపుకు తినేస్తాయి. కత్తెర పురుగు నివారణకు స్పినోసాడ్ 0.3 మిల్లీలీటర్లు లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా ఎకరానికి 10 కిలోల తవుడు రెండు కిలోల బెల్లం రెండు మూడు లీటర్ల నీరు కలిపి ఈ మిశ్రమాన్ని 24 గంటలు పులియబెట్టి, దీనికి 100 గ్రాములు తయోడికార్బ్ మందును కలిపి విషపు ఎర తయారు చేసుకోవాలి. ఈ విషపు ఎరను మొక్క సుడిలో ఉదయం లేదా సాయంత్రం వేసుకోవడం వల్ల ఎదిగిన లార్వాలను నియంత్రించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జానీబాబ రైతులు పాల్గొన్నారు.